www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 4 ఏప్రిల్ 2023
5
అన్నమయ్య



సమస్యల పరిష్కార వేదిక స్పందన : జెసి

ప్రజాశక్తి - రాయచోటి

ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కారం ఉండాలని జెసి తమీమ్ అన్సారియా సంబంధితాధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకుంటోందన్నారు. నిర్దేశించిన గడువులోగా ఇవ్వకపోయినా అధికారులే బాధ్యత వహించాలన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు స్పందనలో అర్జీలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందని చెప్పారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించి పారదర్శకంగా విచారణచేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ జయరాజ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : జెసి



సమావేశంలో మాట్లాడుతున్న జెసి తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలోని ప్రయివేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలో పేద విద్యార్థులు ఉచిత ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఈనెల 10లోగా ఒకటో తరగతిలో దరఖాస్తు చేసుకోవాలని జెసి తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం కింద ప్రయివేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత ప్రవేశాలు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. పేద విద్యార్థులకు ఇదొక సువర్ణ అవకాశమని చెప్పారు. 25 శాతం రిజర్వేషన్లలో అనాథలు, హెచ్‌ఐవి, వికలాంగులు వారికి 5శాతం, ఎస్‌సిలకు 10 శాతం, ఎస్‌టిలకు 4 శాతం, ఒసి, బిసి, మైనారిటీ తదితర బలహీన వర్గాలకు 6 శాతం మేర సీట్లకు రిజర్వేషన్ సదుపాయం కల్పించారని చెప్పారు. విద్యా హక్కు చట్టాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రయివేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలో కచ్చితంగా అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం నుంచి జిల్లాలో ఐబి, ఐసిఎస్‌ఇ, సిబిఎస్‌ఇ, స్టేట్ సిలబస్‌ను అమలు చేస్తున్న అన్ని పాఠశాలల్లో 25 శాతం ఉచిత ప్రవేశాలను కల్పించాలని చెప్పారు. ఒకటో తరగతిలో ప్రవేశాలు పొందడానికి 2295 మంది పేద విద్యార్థులకు అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు 115 మంది పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, ఇంకను 2180 మంది పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందన్నారు. దరఖాస్తు చేయడానికి సహాయ కేంద్రాలు తల్లిదండ్రులు ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించడానికి సహాయ కేంద్రాల సహకారం తీసుకోవచ్చు అని జెసి తెలిపారు. ఈ సహాయ కేంద్రాలు సంబంధిత గ్రామ వార్డు సచివాలయాలు, ఎంఆర్‌సి, మండల రిసోర్స్ కార్యాలయాలు, జిల్లా కేంద్రంలో డిఇఒ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేయడానికి సహాయం పొందవచ్చునని చెప్పారు. అర్హులైన విద్యార్థులు www.cse.ap.gov.in/RTE వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమీపంలో ఉన్న గ్రామ సచివాలయంలో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. సమావేశంలో డిఇఒ పురుషోత్తం పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం

- ఒకరు డీబార్, 296 మంది గైర్హాజర్
- పరీక్ష కేంద్రాల్లో జెసి, ఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి సెంటర్ల వద్దకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోనికి అనుమతి లేదు అని అధికారులు చెప్పడంతో విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాల వద్దకు వచ్చారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విద్యాశాఖ అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు. ప్రతి సెంటర్ వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్లు నిషేధించారు. మొదటిరోజు పరీక్షకు 296 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకరు డీబార్ అయ్యారు. జిల్లా వ్యాప్తంగా 123 పరీక్ష కేంద్రాల్లో 22,395 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకవాల్సి ఉండగా 22,204 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. జిరాక్స్ సెంటర్లు కూడా మూయించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మాసాపేట పాఠశాలలో ఒకరు డిబార్ మాసాపేట పాఠశాలలో సోమవారం జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఒక విద్యార్థి బుక్లెట్ తీసుకొని పరీక్ష కేంద్రం నుండి బయటికి వెళ్లిపోయారు. ఆ విద్యార్థిని డిబార్ చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సంఘటనపై ఇన్విజిలేటర్‌ను సస్పెండ్ చేసి, చీఫ్, డిపార్ట్మెంట్ ఆఫీసర్‌కు సోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం తెలిపారు.



రాయచోటి డైట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు



మాసాపేట పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జెసి తమీమ్ అన్సారియా

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జెసి

పట్టణంలోని డైట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మాసాపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, అత్యవసర మందులు ఉన్నాయా లేదో పరిశీలించారు. పరీక్షలకు హాజరైన తీరును చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బందోబస్తులో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఇతరులు ఎవరూ పరీక్ష కేంద్రాలలోకి రాకుండా చూడాలన్నారు. తనిఖీలో జాయింట్ కలెక్టర్‌తో పాటు డిఇఒ పురుషోత్తం, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులున్నారు. **ఎస్‌పి హర్షవర్ధన్ రాజు** పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని చెప్పారు. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ తదితర అక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భూ నిర్వాసితులకు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించాలి

- సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ముదివేడు రిజర్వాయర్ నిర్మాణానికి భూములు కోల్పోయిన ప్రజలకు సరైన చోట ఇళ్ల పట్టాలి ఇచ్చి ప్రభుత్వమే నిర్మించాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం డివిషన్ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముదివేడు రిజర్వాయర్ నిర్మాణానికి భూములు, ఇళు కోల్పోయిన వారికి ప్రభుత్వం సరైన చోట ఇంటి పట్టాలు ఇచ్చి ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాళ్లు, గుట్టలలో స్థలాలు ఇస్తున్నారని అక్కడ ఇండ్లు నిర్మించుకోవడానికి వీలు లేకుండా వున్నదని వాపోయారు. మంచి స్థలాల్లో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో చుట్టుపక్కల రైతులను, ప్రజలను కూడకట్టుకొని ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్‌డిఒ ఎంఎస్.మురళికి వినతిపత్రం అందజేసి తమ బాధను విన్నవించుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు రెడ్డి శివ, బి.రామానుజులు, మారెప్ప, నాగరాజా, రమణప్ప, రైతు సంఘం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న గ్రామస్థులు, నాయకులు

హనుమత్ వాహనంపై కోదండరాముడు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు సోమవారం రాత్రి స్వామివారు హనుమంత వాహనంపై అభయమిచ్చారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో వాహనసేవ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. కళాబృందాల కోలాటాలు ఆకట్టుకున్నాయి. శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం నవనీత కష్ణాలంకారంలో రాములవారు ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. యాత్రికులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామి, అమ్మవార్లకు వేడుకగా అభిషేకం చేశారు. సాయంత్రం 5.00 గంటల నుండి 6.00 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా నిర్వహించారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు హనుమంత వాహనంపై స్వామివారు యాత్రికులకు దర్శనమిచ్చారు. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ధార్మిక, సంగీత కార్యక్రమాలు భక్తిభావాన్ని పంచాయి. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్‌బాబు, మాన్యుస్క్రిప్ట్ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, ఎఇఒ గోపాలరావు, సూపరింటెండెంట్లు పి.వెంకటేశయ్య, ఆర్సీ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ, విశేష సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.



హనుమత్ వాహనంపై ఊరేగుతున్న శ్రీరాముడు



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

బిజెపి విధానాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ విధానాలు నశించాలని సోమవారం మదనపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షులు రెడ్డి సాహెబ్, మాజీ పట్టణ అధ్యక్షులు వేల్పుల శ్రీధర్ సంయుక్త ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే వారు గొంతు నొక్కడమే బిజెపి విధానమన్నారు. భారతదేశం అభివృద్ధిలో గాంధీ కుటుంబం పాత్ర అమోఘమని, ఆ కుటుంబం నుండి వచ్చిన నాలుగోతరం నాయకులు, భావిభారత ప్రధాని రాహుల్ గాంధీపై మోడీ ప్రభుత్వం కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆవలంబిస్తున్న విధానాలు ఏమాత్రం సమంజసం కావన్నారు. రాహుల్ గాంధీకి జైలు శిక్ష, పార్లమెంట్ సభ్యత్వం రద్దు, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు రూ.25 వేలు జరిమానా విధించడం తదితర సంఘటనలే వారి నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. దేశంలో జరుగుతున్న పరిణామాలపై ప్రజలు భయ బ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే 2024 దేశ సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించుకొని, రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు ప్రజలు విస్మరించరాదని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్, సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ సమస్యలకు పరిష్కారం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

తమ దృష్టికి వచ్చిన భూ సమస్యలను తక్షణం పరిష్కరిస్తామని ఆర్‌డిఒ మురళి అన్నారు. మదనపల్లి డివిజన్ పరిధిలోని ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలు, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలలో, ప్రజలు ఎదుర్కొనే సమస్యల పట్ల తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరనిమిత్తం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం

- డాక్టర్ చంద్రశేఖర్ నాయక్

ప్రజాశక్తి-పీలేరు

అంధత్వ సమస్యల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమం చేపట్టిందని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. సోమవారం పీలేరు మండలం, తలుపుల గ్రామ సచివాలయంలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 52 మందికి కంటి పరీక్షలు నిర్వహించి,18 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించామన్నారు. మిగిలిన వారికి ఉచిత మందులు పంపిణీ చేశామని చెప్పారు. ఈ కంటి పరీక్షలు తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 8 సచివాల్లో దశల వారిగా అవ్వాతాతలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గ్లూకోమా, డయాబెటిక్, రెటినోపతి, ఇతర కంటి సమస్యలతో బాధపడే వారికి కూడా ఉచిత ఆధునిక కంటి వైద్యాన్ని అందించడం జరుగుతుందని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, కంటి వైద్య సహాయకులు బాబు తెలియజేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య పిహెచ్ఎన్ వెంకటసుబ్బమ్మ, పర్యవేక్షకులు కృష్ణయ్య, ఎఎన్ఎం నాగవేణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళ కంటిని పరీక్షిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ నాయక్

పోలీస్ స్పందనకు 50 ఫిర్యాదులు


రాయచోటి టౌన్: జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి హర్షవర్ధన్ రాజు సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. మొత్తం 50 ఫిర్యాదులు వచ్చాయి. ఎస్‌పి నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన తమ సమస్యలను స్వయంగా ఎస్‌పికి విన్నవించుకున్నారు. వారి సమస్యలు క్షుణంగా విని, పిర్యాదులను పరిశీలించి సంబందిత పోలీస్ అధికారులతో మాట్లాడి ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ జరిపి, భాదితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణీత గడువులోపు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

అర్జీదారులకు అన్నదానం

రాయచోటి టౌన్ : ప్రతి సోమవారమూ స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నారు. వైసిపి మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్‌ఖాన్ సౌజన్యంతో కలెక్టర్, ఎస్‌పి కార్యాలయాలకు వచ్చే అర్జీదారులకు, ప్రజలకు సోమవారం కలర్‌రైస్, చికెన్‌తో కూడిన అన్నదానం నిర్వహించారు. రుచికరమైన భోజనంతోపాటు అరటిపండును సైతం అందిస్తున్నారు. ప్రతి వారమూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో దాతల సహకారంతో స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్నదానం చేయడం హర్షనీయమని పలువురు ప్రశంసిస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, సుగవాసి శ్యామ్, అన్నా సలీం, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, జావీద్,అమీర్ పాల్గొన్నారు.

కరాటేలో రాణించిన విద్యార్థులకు అభినందన

మదనపల్లె అర్బన్: ఆల్ ఇండియా జెకెడి కుంపు కరాటే పోటీల్లో మదనపల్లె యూత్ కరాటే క్లబ్ విద్యార్థులు కటా విభాగంలో 9 గోల్డ్ మెడల్స్, 7 సిల్వర్ మెడల్స్, 5 బ్రాంజ్ మెడల్స్ సాధించి విజయకేతనం ఎగురవేశారు. పీలేరు పట్టణంలో కెఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం గ్రాండ్ మాస్టర్ జి.దామోదర్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా జెకెడి కింగ్‌ఫూ కరాటే పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ హీరో భానుచందర్ విచ్చేశారు. ఈ సందర్భంగా మదనపల్లి యూత్ కరాటే క్లబ్ గ్రాండ్ మాస్టర్ డాక్టర్ సురేష్ మాట్లాడుతూ కరాటే వల్ల ఆరోగ్యం, ఆత్మరక్షణ, ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ అలవడుతుందన్నారు. యూత్ కరాటే క్లబ్ విద్యార్థులకు కటా పోటీ విభాగంలో పథకాలను సాధించడం పట్ల భానుచందర్ కరాటే క్లబ్ అధ్యక్షులు సురేష్‌ను, కోచ్ ఎం.మణి సాయి అభినందించారు. కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.



అశ్వవాహనంపై ఊరేగుతున్న శ్రీరామచంద్రుడు

అశ్వవాహనంపై శ్రీరామచంద్రుడు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిక్షేత్రంలోని శ్రీ పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు సోమవారం రాత్రి 8గంటలకు స్వామివారు అశ్వ వాహనంపై పార్వేటకు బయల్దేరారు. ఉదయం సుప్రభాతసేవ, మూలవర్లకు అభిషేకం, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, తిరుచ్చిలో స్వామివారి అలంకరణ, తిరుచ్చి ఉత్సవం, స్నపన తిరు మంజనం సేవలు వేడుకగా జరిగాయి. సాయంత్రం ఊంజల్ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం వాహన మండపంలో స్వామివారిని విల్లంబులు ధరింపజేసి పార్వేటకు సిద్ధం చేశారు. అశ్వ వాహనంపై విల్లంబులతో భక్తులకు శ్రీరామచంద్రుడిగా దర్శనమిచ్చారు. పార్వేట మండపంలో ఆలయ అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు రాములవారి పార్వేట ఉత్సవం గురించి కథారూపంలో భక్తులకు వివరించారు. వేట అనంతరం స్వామివారు తిరుమాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, ఎఇఒ గురుమూర్తి, సూపరింటెండెంట్ మునిచెంగల్‌రాయులు, ఆలయ సిబ్బంది దుశంత్, నాగరాజ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు కరీముల్లా

30లోపు వక్ఫ్ భూములు రిజిస్టర్ చేసుకోవాలి

- జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు కరీముల్లా

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

ముస్లిం ప్రజలు, ముసల్లీలు, ముతవల్లీలు, ధర్మకర్తలు, కమిటీ ప్రెసిడెంట్, కమిటీ సభ్యులందరూ వక్ఫ్ సంస్థలకు సంబంధించిన భూములను ఈ నెల 30వ తేదీలోపు విధిగా రిజిస్టర్ చేయించాలని జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు ఎస్.ఎ.కరీముల్లా తెలిపారు. సోమవారం జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ కార్యాలయంలో కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులైన మసీదు, దర్గా, ఈద్గా, చావిడి, పీర్ల పంజాలు, అషుర్ ఖానాలు, ముసాపిర్ ఖాణాలు, తకియా, ముస్లిం స్మశాన వాటికలు, చిల్లాలు, జండా చెట్లు (కట్టలు) మొదలగు అన్ని సంస్థలు వక్ఫ్ బోర్డ్ పరిధిలోకి వస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ చట్టం 1995ను దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అమలు పరుస్తున్నదని వెల్లడించారు. అన్ని వక్ఫ్ సంస్థలు వక్ఫ్ బోర్డ్ నందు విధిగా రిజిస్టర్ చేయించుకోవాలన్నారు. సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ రషీదా బేగం, కార్యదర్శి అమీర్, జాయింట్ సెక్రటరీ బాషా మోదిన్, డైరెక్టర్లు నిసార్ అహ్మద్, జాకిర్ హుసేన్, ఫజులుల్లా, షపివుల్లా, సిరాజ్, రఫీ పాల్గొన్నారు.

'మిషన్ వాత్సల్య'కు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కేంద్ర ప్రాయోజిత పథకం మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఒ నిర్మల సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 18 ఏళ్ల లోపు రక్షణ లేదా సంరక్షణ అవసరమైన పిల్లలకు విద్య, వైద్యం, అభివృద్ధి అవసరాలను తీర్చడానికి అనుబంధ మద్దతును అందించడం కోసం కేంద్ర ప్రాయోజిత పథకం మిషన్ వాత్సల్య కింద స్పాన్సర్‌షిప్‌ను షరతులతో కూడిన సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా పిల్లలకు ప్రతి నెలా రూ.4 వేలు చొప్పున అందజేస్తుందని అర్హులైన వారు సంబంధిత గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని మహిళా పోలీసును సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు సమయంలో ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా బాలల పరిరక్షణ విభాగము సిబ్బందిని రెవెన్యూ డివిజన్ల వారీగా సంప్రదించవచ్చునని తెలియజేశారు.

స్పందన ఫిర్యాదులను పరిష్కరించండి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకోవాలని పురపాలిక కమిషనర్ కె.ప్రమీల తెలిపారు. సోమవారం పురపాలిక కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ప్రజలు తీసుకొచ్చిన అర్జీలను తీసుకున్నారు. మొత్తం ఐదు సమస్యలు వచ్చాయన్నారు. కృష్ణానగర్‌లో కుక్కలతో చాలా ఇబ్బందిగా వున్నదని ప్రజలు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పురపాలక సంఘం అన్ని శాఖాధిపతులు పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రజల్లో వైసిపి ప్రభుత్వం నమ్మకం కోల్పోయే సామాజిక మాధ్యమాలపై ఆధారపడాలని ఎమ్మెల్యేలకు, మంత్రులకు ముఖ్యమంత్రి హితబోధ చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జగన్మోహన్‌రాజు విమర్శించారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలతో రోజురోజుకు జనం మద్దతు కోల్పోతున్న వైసిపి సర్కార్ గత ఎన్నికల్లో లాగా ఈ ఎన్నికల్లో కూడా సామాజిక మాధ్యమాలలో జిమ్మిక్కులు చేసి అధికారంలోకి రావాలని చూస్తోందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు వైసిపి అభ్యర్థులకు వాత పెట్టారని, మంత్రులు, ఎమ్మెల్యేల సమావేశాల్లో ఈ గెలుపు చూసి తెలుగుదేశం బలుపు అనుకుంటుందని ముఖ్యమంత్రి మాట్లాడటం ఎన్నికల్లో ఓటు ద్వారా పాలక పక్షం పట్ల ప్రజలు ఇచ్చిన తీర్పును కూడా ఓర్వలేక అహంతో మాట్లాడినట్లు కనిపిస్తోందన్నారు. 108 నియోజకవర్గాల పరిధిలో పట్టభద్రులు వేసిన ఓట్లు పట్టించుకోవాల్సిన అవసరం లేదని చెప్పడం.. అధికారంలో ఉన్నామని అహంకారంతో ఉన్నట్లేనని విమర్శించారు. లోకేష్ పాదయాత్ర చూసి ఒకవైపు వణికిపోతూ గడపగడపకు పోవాలని ఎమ్మెల్యేలకు చెబుతున్నారని, ఇప్పటివరకు జనంలోకి వైసిపి ప్రజాప్రతినిధులు ఏ మేరకు వెళ్లారో సిఎం మాటల్లోనే స్పష్టంగా తెలుస్తోందన్నారు. నేల విడిచి సాము చేయడం అంటే ఈ ప్రభుత్వాన్ని చూసి నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. జనం బలంతోనే లోకేష్ పాదయాత్ర విజయవంతమవుతున్న విషయం చూసి ఎమ్మెల్యేలకు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని సిఎం సూచించడం చూస్తే మరోసారి జనాన్ని తప్పుదోవ పట్టించేందుకు సిద్ధమైనట్లు కనిపిస్తోందన్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా జనం ఈ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో అయన వెంట రాజంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దుల సాగర్, ముస్లిం మైనారిటీ నాయకులు కరీముల్లా, మండల సీనియర్ నాయకులు జి.వి.సుబ్బరాజు, పార్టీ నాయకులు గోపాల్ నాయుడు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చమర్తి జగన్మోహన్‌రాజు


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహశీల్దార్, కౌన్సిలర్

తహశీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రజలతో అనునిత్యం రద్దీగా ఉండే పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ అభయ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 23వ వార్డు కౌన్సిలర్ గిరిజా సాయిశేఖర్‌రెడ్డి, తహశీల్దార్ సి.కె.శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు అధికంగా ఉండి, ఉష్ణోగ్రత శాతం విపరీతంగా పెరిగిందన్నారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు తమ సమస్యలపై వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి లయన్స్ క్లబ్ అభయ వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. లయన్స్ క్లబ్ అభయ సర్వీస్ చైర్మన్ సాయిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఒకేచోట తహశీల్దార్, సబ్‌రిజిస్ట్రార్, సబ్ ట్రెజరీ కార్యాలయాలు ఉండడంతో ప్రజలు నిరంతరం ఇక్కడికి అధిక సంఖ్యలో వస్తూ వెళుతుంటారని అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని వారి దాహార్తిని తీర్చడానికి తమ సంస్థ ద్వారా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు సుధాకర్ రెడ్డి, దస్తావేజు లేకర్లు, కోర్టు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బాటవారిపల్లిలో గడప గడపకూ..

ప్రజాశక్తి-కలకడ

మండల పరిధిలోని బాటవారిపల్లి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిపి శ్రీదేవి రవికుమార్, ఎంపిడిఒ సిహెచ్.నారాయణ, మండల పార్టీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం ఉదయం 6 గంటలకు బాటవారిపల్లి పంచాయతీ సచివాలయ పరిధిలో ఉన్న అక్కన్నగారికోట, కెమాదిగపల్లి, చలమయ్యగారిపల్లి, అక్కన్నగారికోట హరిజనవాడ గ్రామాలలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడపగడప నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని మండలంలోని వైసిపి ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బి.కొత్తకోట మండల సమావేశం


బి.కొత్తకోట : మండల సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో చర్చిస్తామని చెప్పారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకొని రావాలన్నారు. మండలంలోని ఎంపిపి, జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బాస్ సభ్యులు

రాజ్యాంగ రక్షణ రణభేరి సభకు తరలిరండి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు, విసికె పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈ నెల 8న జరుగబోయే రాజ్యాంగ రక్షణ రణభేరి సభను ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు బహుజనలందరూ తరలివచ్చి సభను జయప్రదం చేయాలని బాస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా జరిగే ఈ సభకు చిదంబరం యంపి తిరుమావలవన్, కర్ణాటక ఎమ్మెల్యే మాజీ స్పీకర్ రమేష్, సిపిఐ రామకృష్ణ, సిపిఎం శ్రీనివాసరావులు హాజరవుతారని అన్నారు. రాజ్యాంగ రక్షణ రణభేరి కర పత్రాలను బాస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొట్ట సింగన్న, సచిన్, మాధవ, వెంకటేష్, గంగాద్రి, ఆంజనేయులు, అంజి,మణి, నరేంద్ర, బిల్కు, అరవింద్, ఉదయ్, తరుణ్, మహేష్ పాల్గొన్నారు.


టిబి రోగులకు పౌష్టికాహారం అందిస్తున్న డాక్టర్ కీర్తిరెడ్డి

'క్షయ వ్యాధిగ్రస్తులను ఆదుకుందాం'

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

క్షయ వ్యాధిగ్రస్తులను ఆదరించి వారికి సహకరించాలని కమ్యూనిటీ ఆస్పత్రి డెంటల్ డాక్టర్ కీర్తిరెడ్డి పేర్కొన్నారు. రాయచోటి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం క్షయ వ్యాధిగ్రస్తులకు అధ్యక్షులు మహమ్మద్ పౌష్టికాహార కిట్లను పదిమందికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో 15 మంది టిబి రోగులను డాక్టర్ శ్యామసుందర్ రెడ్డి కీర్తి రెడ్డిలు దత్తత తీసుకొని వారికి రూ.700లు విలువచేసే పోషకాహాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కీర్తిరెడ్డి మాట్లాడుతూ బలవర్ధకమైన ఆహారం రోగికి ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు. సక్రమంగా మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకుంటే ఆరు నెలల్లో వ్యాధి పూర్తిగా నయమవుతుందన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ సూపర్నెంట్ నీలోఫర్ బేగం, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సుభాషిని, జీవన్ కుమార్, ఎల్‌టి ప్రసాద్, టిబి యూనిట్ సూపర్వైజర్ హరి, పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-వాల్మీకిపురం


నిరసన తెలుపుతున్న మాలమహానాడు నాయకులు

ఇటీవల మండలంలోని విఠలంకు చెందిన కొంత మంది వ్యక్తులు వాల్మీకిపురం పట్టణంలోని తరిగొండ రోడ్డులో నివాసం ఉంటున్న మర్రిపాడు అంజప్ప, ఇతని కుమారుడు హరిపై దాడికి పాల్పడ్డారని, నింధితులను వెంటనే అరెస్ట్ చేయాలని మాలమహానాడు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక గాంధీ బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి మాలమహానాడు జాతీయ అధ్యక్షులు యామల సుదర్శనం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు శివయ్య, వీరభద్రయ్య, చంద్రయ్య, మనోహర్, సుధాకర్, రఘు, మాణిక్యం, దనయ్య, నరేష్, సునీల్, భాస్కర్, కిషోర్, సుబ్రమణ్యం, కిరణ్ కుమార్, సూరి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమ్మె విరమణ

ప్రజాశక్తి-నందలూరు


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్

మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచాలని, సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నుంచి పెన్‌డౌన్ సమ్మె ప్రారంభించి మూడురోజులు పూర్త యింది. యాజమాన్యం స్పందించి సమస్య పరిష్కరిస్తామని ఇఒపిఆర్‌డి ప్రసాద్ హామీనివ్వడంతో సమ్మె విరమించినట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రస్తుతం 15 మంది పారిశుధ్య కార్మికులు, ఏడుగురు వాటర్, ఎలక్ట్రిసిటీ పనులు చేస్తున్నారని వారికి పదివేల రూపాయలు వేతనం ఇస్తున్నారని, రూ.2 వేలు రూపాయలు వేతనం పెంచుతామని హామీ ఇచ్చారు. పిఎఫ్, ఇఎస్ఐ, ఏర్పాటు చేస్తామని చెప్పారని అన్నారు. మృతి చెందిన నాలుగు కుటుంబాల కార్మికులకు మట్టి ఖర్చులకు రూ.20 వేలు చొప్పున చెల్లించాలన్నారు. వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించమని కోరినట్లు తెలిపారు. పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు ఇస్తానని ప్రకటించి నాలుగు సంవత్సరాలైనా ఒక్క రూపాయి కూడా పెంచలేదని విమర్శించారు. ప్రస్తుతం ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల మాధురి హెల్త్ అలవెన్స్ రూ.6 వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామాంజి, కొండయ్య, పెంచల కుమార్, నాగరాజు, శివ, రామయ్య పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలోని సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకొని పరీక్షలు రాశారు. మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు అన్ని సౌకర్యాలు కల్పించారు. స్థానిక ఆదర్శ పాఠశాల పరీక్ష కేంద్రాన్ని మదనపల్లె డివైఈఒ కృష్ణప్ప తనిఖీ చేశారు. 764మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 7 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఇఒ వెంకటరమణ తెలిపారు. **కలకడ :** మండలంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను మూడు కేంద్రాలుగా నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ మునీంద్ర నాయక్ తెలిపారు. మండలంలోని బాటవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, కోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పరీక్షలు జరుగుతున్నాయని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 196 మంది పరీక్షలు రాయవలసి ఉండగా, 196 మంది హాజరైనట్లు చీఫ్ సూపర్నెంట్ సరస్వతి తెలిపారు. కోన పదవ తరగతి పరీక్ష కేంద్రం నందు 68 మంది పరీక్ష రాయవలసి ఉండగా, నలుగురు గైర్హాజరై 64 మంది పరీక్ష హాజరైనట్లు చీఫ్ సూపర్నెంట్ శ్రీధర్ తెలిపారు. ఆదర్శ పాఠశాల పదవ తరగతి పరీక్ష కేంద్రం నందు 202 మంది పరీక్షల రాయవలసి ఉండగా నలుగురు గైర్హాజరై 198 మంది పరీక్ష హాజరైనట్లు చీఫ్ సూపర్నెంట్ సుగుపుత్తుల్ల తెలిపారు. పరీక్ష కేంద్రాల ముందు 144 సెక్షన్ విధించి బందోబస్తును నిర్వహించినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. **రామాపురం :** మండలంలోని ఆదర్శ పాఠశాల, కస్తూరిబా బాలికల పాఠశాలలో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 381మంది రాశారు. మండలంలో ఆదర్శ పాఠశాలలో 238 మంది విద్యార్థులకు గాను 4 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు కస్తూరిబా బాలికల పాఠశాలలో 143 మంది విద్యార్థుల గాను ఒకరు గైర్హాజరు అయినట్లు ఆ పరీక్ష కేంద్రాల చీఫ్ లు హరిబాబు, .భీలునాయక్ లు తెలిపారు. **నందలూరు :** మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా ఎంఇఒ గంగిరెడ్డి మాట్లాడుతూ అయిదు పరీక్ష కేంద్రాలలో 681 మంది విద్యార్థులకు గాను ఆరుగురు గైహాజరు కావడంతో 675 పరీక్షలకు హాజరైనట్లు ఆయన తెలిపారు. నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 180 మందికి 178 మంది, నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 128 మందికి 128 మంది, ఆడపూరు వెలుగు పాఠశాల పరీక్ష కేంద్రంలో 143 మందికి 140మంది, పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 16 మందికి 115 మంది, టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 114 మందికి 114 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటుచేసిన సౌకర్యాలను, పోలీస్ బందోబస్తును తహశీల్దార్ ఉదయశంకర్ రాజు, సిఐ పుల్లయ్యలు తనిఖీ నిర్వహించారు. వీరి వెంట విఆర్ఒ రాజు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** మండల వ్యాప్తంగా నాలుగు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాశారు. మొత్తం 563 మంది విద్యార్థులకు గానూ నలుగురు విద్యార్థులు గైర్హాజరై 559 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ఎంఇఒ వెంకటరత్నం తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. **పీలేరు:** మండలంలోని రేగళ్ళ, తలపుల గ్రామాల్లో . పీలేరు పటణంలో ఏడు, మొత్తం 9 పరీక్ష కేంద్రాల్లో 1527 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా తొలిరోజు 13 మంది గైర్హాజరై, 1514 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను అర్బన్ సిఐ మోహన్‌రెడ్డి, ఎస్ఐ నరసింహుడు తనిఖీ చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు.**రాజంపేట అర్బన్:** మండలంలో ఎనిమిది కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తుండగా ప్రతికేంద్రం లోనూ సిట్టింగ్ స్క్వాడ్‌తో మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించారు. ఉదయం 9 గంటలు నుంచి 12:45 వరకు పరీక్షలు నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్-ఏ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్-బి, మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోయినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల, ఊటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ తెలియజేశారు. మొదటి పరీక్ష తెలుగుకు 8 కేంద్రాలలో 1416 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 1397 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 19 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.**లక్కిరెడ్డిపల్లి :** మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాశాఖ అధికారి చక్రే నాయక్ తెలిపారు మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని మొత్తం విద్యార్థులు 453 ఎపి మోడల్ స్కూల్ 160, జడ్‌పి బాలుర పాఠశాలలో 150, జడ్‌పి బాలికల పాఠశాలలో 143 మంది విద్యార్థులు గాను ఒకరు గైర్హజరయ్యారని తెలిపారు. పరీక్ష పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేసినట్లు ఎస్ఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.


పుల్లంపేట : చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్, ఎంపిడిఒ

చిరుధాన్యాల్లో అధిక పోషకాలు

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

చిరుధాన్యాల్లో అధిక పోషకాలు ఉంటాయని తహశల్దారు పీరు మున్ని పేర్కొన్నారు. మండల ఎంపిడిఒ కార్యాలయంలో ఇంటిటి పౌష్టిక అహారం-చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో చిరుధాన్యాలతో వంటలు చేసుకొని శరీరానికి కావాల్సిన పోషకాలను పొందాలన్నారు. మిరు ప్రతి ఇంటి వాలతో చెపాలి అని చిరుధాన్యాల ప్రముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిడిసి సూపర్వైజర్ అనసూయమ్మ, స్థానిక సర్పంచి జైపాల్ రెడ్డి, రామ్మోహన్, అంగన్వాడీ టీచర్లు సుభాషిని, నాగమణి, గీత, శ్యామల , స్వర్ణలత, వాణి, గిరిజ పాల్గొన్నారు. **కలికిరి:** పోషకాహారంతోనే చిన్న పిల్లలకి ఆరోగ్యమని మహల్ సర్పంచ్ రియాజ్ తెలిపారు. స్థానిక మహల్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా వెల్ బేబీ షో ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కరవకర్తలు చిన్న పిల్లలకు, గర్భిణిలకు పోషకాహారం అందించేటప్పుడు జాప్యం చేయకూడదన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రమాదేవి, శంషాద్ బేగం, నాగమణి, చిన్నపిల్లల తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.**పుల్లంపేట :** స్థానిక పివిజిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి, ప్రాజెక్టు సూపర్వైజర్ వై. నిర్మలాదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ నిర్మలాదేవి మాట్లాడుతూ ప్రజల్లో పోషకాలను పెంపొందించేందుకు ప్రజలు చిరుధాన్యాలను వాడాలన్నారు. చిరుధాన్యాల వల్ల ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం పిల్లలకు అందించాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహ కుమార్, ఎంపిడిఒ ప్రకాశం, మెడికల్ ఆఫీసర్, సిహెచ్ఒ, సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, సారధి, సూపర్వైజర్ మణెమ్మ, గ్రేడ్-1 సూపర్వైజర్ వై నిర్మలాదేవి, అంగన్వాడీ టీచర్లు ఎ.ఉమాదేవి, ఎస్.స్వరూప, జి.స్వరూప రాణి, పి.స్వర్ణలత, లక్ష్మీదేవి, సుజాత, పాల్గొన్నారు. **పీలేరు:** గర్భవతులు బాలింతలకు సకాలంలో పోషణాహారం తీసుకోవడం చాలా అవసరమని పీలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష తెలిపారు. పోషన్ పఖ్వాడా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం పీలేరు పంచాయితీ కార్యాలయంలో పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తల సమావేశం జరిగింది. ఆరోగ్యవంతులైన చిన్నారులకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. గర్భిణులు, బాలింతలు ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిరు ధాన్యాలను ఎక్కువ తీసుకుంటే అధిక పోషకాలు లభ్యమవుతాయని అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు స్వరూప, స్వర్ణ, శాంత, ఉమ, హెల్త్ ఎడ్యుకేటర్ ఉషారాణి, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం రాష్ట్ర కన్వీనర్ చిన్నమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'వరల్డ్ ఆటిజం స్పెక్ట్రమ్ డిసోడెర్'పై అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మండలంలోని కోళ్ళబైలు పంచాయతీ అమ్మచెరువు మిట్టలో గల వెలుగు ప్రత్యేక పాఠశాలలో, మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్, నేషనల్ ట్రస్ట్ వారి సహకారంతో 'వరల్డ్ ఆటిజం స్పెక్ట్రమ్ డిసోడెర్' అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపల్ లీనాకుమారి, వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మిలు పాల్గొన్నారు. నేషనల్ ట్రస్ట్ వారు 2016 ఆక్ట్ ప్రకారం 21 డిసబిలిటీ జాబితాలో దీనిని చేర్చారని , స్పెషల్ ఎడ్యుకేషన్ ,హోమియో చికిత్స , సైక్రియాటిక్ చికిత్స ఇవ్వడం ద్వారా ఆటిజం పిల్లలలో మార్పు తీసుకొచ్చి వారిని మామూలు పిల్లలతో సమానంగా చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

గుండెపోటుతో విఆర్‌ఎ మృతి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి


విఆర్‌ఎఈశ్వరమ్మ(ఫైల్ పోటో)

గుండెపోటుతో మహిళ విఆర్‌ఎ మృతి చెందిన సంఘటన సోమవారం మండల కేంద్రంలో జరిగింది. కుటుంబీకుల కథనం మేరకు.. తంబళ్లపల్లి ఈశ్వరమ్మ రెవెన్యూ కార్యాలయంలో విఆర్‌ఎగా పనిచేస్తోంది. ఇంటిలో ఉన్నట్లుండి గుండెపోటు వచ్చి కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మరణ వార్త తెలియగానే తహశీల్దార్ కళావతి, ఆర్ఐ రవి, రెవెన్యూ సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబీకులను పరామర్శించారు.

'పేదలపై పన్నుల భారం తగదు'

ప్రజాశక్తి -చిట్వేలి

రెక్కాడితే గాని డొక్కాడని పేదలపై కొత్తగా పంచాయతీ వారు వసూలు చేస్తున్న పన్నుల భారం మోపడం తగదని సిఐటియు మండల ఆటో మ్యాక్సీ సంఘం అధ్యక్షుడు నాని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం చిట్వేలిలో ఆటో మ్యాక్సీ సంఘం సభ్యులు, తోపుడు బండ్లు, బుట్ట పండ్లు అమ్ముకునే వారితో కలిసి పంచాయతీ కార్యాలయం వరకు శాంతియుతంగా నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రోజు పెరుగుతున్న ఇంధన ధరలు, నిత్యవసరాలతో కుటుంబ షోషణ భారమై బాధలు పడుతున్నామని అన్నారు. ఎంపిడిఒ మోహన్‌కు వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో కోటేశ్వర, నరేష్, మనోహర్, సాదక్, లక్ష్మయ్య, శంకరయ్య, రమేష్, శంకర్ రెడ్డి, మల్లీ, సుధాకర్ ఆటో మ్యాక్సీ తోపుడు బండ్లు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

మల్లయ్య కొండకు సందర్శకుల తాకిడి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మల్లయ్య కొండపై ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయం సోమవారం సందర్శకులతో కిటకిటలాడింది. సుదూర ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తుతో మల్లయ్య కొండను సందర్శించారు. స్వామి వారికి పూజారి ఈశ్వరప్ప, మల్లికార్జునలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి ఎగువన ఉన్న గౌరమ్మ దేవి ఆలయంలో పూజారి శేఖర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తనకల్లు నుంచి వచ్చిన భజన బృందం అమ్మవారి సేవలో పాల్గొని భజన కార్యక్రమాలను నిర్వహించారు. గౌరమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.

క్రీడా సామగ్రికి నగదు అందజేత

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని జడ్‌పిహెచ్ఎస్ కొత్తపేట పాఠశాలలో బి.కృష్ణకుమార్, రుక్మిణి దంపతులు క్రీడా కారులకు క్రీడా సామగ్రికి రూ.10వేలు నగదును అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు జయలక్ష్మి మాట్లాడుతూ వీరు గతంలో ఇదే పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేసే రిటైర్డ్ అయ్యారని, విద్యార్థులకు సాయం చేయడం అభినందనీయమన్నారు.

13 నుంచి బెంగళూరుకు బస్సు సర్వీసు

పీలేరు : పీలేరు డిపో నుంచి ఈనెల 13న బెంగళూరుకు కొత్త బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి రాము తెలిపారు. సోమవారం ఆయన పీలేరు ఆర్‌టిసి డిపోను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ బెంగళూరులోని సిల్క్ బోర్డు నుంచి మాలూరు, కోలార్, పలమనేరు మీదుగా పీలేరుకు ఈ బస్సు సేవలు ఉంటాయన్నారు. మదనపల్లి - 1వ డిపో నుంచి సికింద్రాబాద్ జెబిఎస్ వరకు స్టార్ లైనర్ బస్సు సేవలను కూడా ప్రయాణికులకు సౌకర్యంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 15 కారుణ్య నియామకాలు జరిగాయని అన్నారు. జిల్లాలోని అయిదు డిపోల పరిధిలో 420 షెడ్యూల్స్ ఉన్నాయని వాటి ద్వారా 513 బస్సులు నడుపుతున్నామని పేర్కొన్నారు. వీటిని 49,066 కిలోమీటర్ల దూరం నడుపుతూ నెలకు రూ.23.34 కోట్లు ఆదాయం లక్ష్యం కాగా రూ.18.97 కోట్లు ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో డిపో మేనేజర్ బండ్ల కుమార్ పాల్గొన్నారుఅందించారు.


ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న స్థానిక ప్రజలు

నీటి సమస్యపై ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీ గ్రామపంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం వెంటనే కొళాయి కనెక్షన్ ఇవ్వాలని కోరుతూ ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కార్మిక నాయకులు జి.కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో మదనపల్లి ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ప్రజలు ధర్నా చేపట్టారు. కార్యాలయం ఎదుట సుమారు మూడు గంటల పాటు ధర్నా కొనసాగించడంతో ఇఒఆర్‌డి స్పందించి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ప్రజలు అంగీకారం తెలుపలేదు. ఎట్టకేలకు ఇఒఆర్‌డి వెంకట సుబ్బయ్య కలుగ జేసుకొని వారితో చర్చించి, సమస్య నెలకొన్న ప్రదేశానికి వెళ్లి నేరుగా పరిశీలించి సమస్యను పరిష్కారం చేయడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు రెడ్డిరాశి, శ్రీదేవి, కృష్ణవేణి, సరళ, పుణ్యవతి, రాధ, సిద్ధయ్య, హరి, ఆంజనేయులు, రమేష్, రవికుమార్, రెడ్డిశేఖర్, రామచంద్ర, నాగేంద్ర, రసూల్, రమణా రెడ్డి, రాము పాల్గొన్నారు.

భూసేకరణ చట్టం ప్రకారమే నష్టపరిహారం : వ్య.కా.స

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

కడప-రేణిగుంట జాతీయ రహదారి సర్వేలో భూములు కోల్పోతున్న రైతులకు భూసేకరణ చట్టం ప్రకారమే నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం.జయరామయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం గుండా వెళుతున్న కడప-రేణిగుంట నేషనల్ హైవే రోడ్డు సర్వే జరిగిన తీరు సక్రమంగా లేదన్నారు. రైతుల పొలంలో ఉన్న మామిడి , వేప, కొబ్బరి, సపోటా, నిమ్మ, టేకు చెట్లను, పైపు లైనులను, కాంపౌండు కోసం వేసిన ఫేన్సింగ్‌ను, బోరుమోటారులను విటిని గుర్తించి పరిగణలోకి తీసుకోకుండా జయంటూ సర్వే అని రైతు లను మోసగిస్తున్నారని అన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారమే వీరికి నష్ట పరిహారం అందించాలని లేని పక్షంలో రైతుల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అన్నారు. రైతు భూమి ఎక్కువుగా ఉంటే తక్కువ చేసి చూపిస్తూనారని అన్నారు. ఈ విషయంపై తహశీల్దార్‌కు వినతిపత్రం అందించామని అన్నారు. విచారించి తగిన న్యాయం చెస్తామని తహశీల్దార్ మామీనిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ రైతు సంఘం అధ్యక్షులు సి.చెంగయ్య, సి.హరి ప్రసాద్, సిఐటియు మండలం కార్యదర్శి వెంకటరమణ, చెన్నకేశవులు, కెవిపిస్ నాయకుడు ఎన్.పెంచలయ్య తెలిపారు.

క్రైం కార్నర్

ఘర్షణ : కేసు నమోదు

కలకడ : ఇరు వర్గాలు భూ తగాదాల వల్ల ఘర్షణ పడగా కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి, హెడ్‌కానిస్టేబుల్ రమేష్‌కుమార్ తెలిపారు. స్థానిక పోలీసులు ఇచ్చిన వివరాలు మేరకు..మండలంలోని కోన పంచాయితీ కోనకు చెందిన కత్తి ఈశ్వరయ్య, ఈశ్వరయ్య భార్య గీతలను భూ తగాదాలతో అదే గ్రామానికి చెందిన కత్తి రమణ, రమణ భార్య శారదమ్మ, కత్తి లలితమ్మ, ఉపేంద్ర, నందినిలు కలిసి దాడిచేసి గాయపరిచినందుకు గీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అదే గ్రామానికి చెందిన కత్తి రామ్మోహన అతని భార్య లలితమ్మను లలితమ్మ అక్కను కుమారుడు ఉపేంద్ర లను భూతగాధాల కారణంగా ఘర్షణపడి గాయపరిచినందుకు లలితమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుమార్ తెలిపారు.

యువతి ఆత్మహత్యాయత్నం

నందలూరు : తనకు ఎవరూ లేరన్న మనస్థాపంతోనో, మతిస్థిమితం సరిగ్గా లేకనో తెలియదు గాని ఓ యువతి డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించడంతో అక్కడే ఉన్న బెస్తలు అడ్డుకొని పోలీసులకు అప్పగించిన సంఘటన నందలూరు వద్ద జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. కడప పాత బస్టాండ్ ప్రాంతానికి చెందిన ఆర్.ప్రియాంక(21) సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో కడప-చెన్నై ప్రధాన జాతీయ రహదారి, నందలూరు కన్యకాచెరువుకట్టపై ఒంటిపై డీజిల్ పోసుకొని అగ్గిపెట్ట కావాలని అడుగుతుండడంతో ఇది గమనించిన అక్కడే ఉన్న బెస్తలు ఆ యువతిని పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. హెడ్ కానిస్టేబుల్ షామీర్, పోలీసులు రామరాజు, దర్బార్ భాష సంఘటన స్థలానికి చేరుకుని యువతిపై నీళ్లు పోసి, వేరే దుస్తులను తెప్పించి మార్పించి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆత్మహత్యకు ప్రయత్నించిన ప్రియాంక పోలీసులతో మాట్లాడుతూ తను కడప పాత బస్టాండ్ ప్రాంతానికి చెందిన దానిని, తల్లిదండ్రులు లేరని, హోటల్‌లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని తెలిపింది. ఎఎస్ఐ శంకర్ నాయక్ యువతకి కౌన్సిలింగ్ ఇచ్చి సిద్ధవటం దగ్గర గల పరమాత్మ సేవా సంస్థకు తరలించారు.

అనుమానాస్పదస్థితిలో వివాహిత మృతి

ప్రజాశక్తి-వాల్మీకిపురం


మృతురాలు పార్వతి (ఫైల్ ఫొటో)

ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన వాల్మీకిపురం పట్టణంలోని ఐఎవై కాలనీలో చోటు చేసుకుంది. వివరాలు.. ఐఎవై కాలనీకి చెందిన నరసింహులు కుమార్తె పార్వతి(35) స్థానికంగా ప్రయివేట్ ఆసుపత్రిలో నర్సుగా పని చేస్తోంది. ఏమైందో గానీ సోమవారం కాలనీ సమీపంలోని ఓ చెట్టుకు వివస్త్రగా వేలాడుతూ కాలనీ వాసులకు శవమై కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఇన్‌ఛార్జి సిఐ నాగేంద్ర, ఎస్ఐ బిందుమాధవి సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు. మృతురాలు పార్వతిది ఆత్మహత్య కాదని, గుర్తు తెలియని వ్యక్తులు ఆమెపై అత్యాచారానికి పాల్పడి అనంతరం కడితేర్చడమే కాక చెట్టుకు వేలాడదీసి ఆత్మహత్యగా చిత్రీకరించారని స్థానికులు చర్చించుకుంటున్నారు. మహిళ మృతదేహం కూడా వివస్త్రగా చెట్టుకు వేలాడుతూ కనిపించగా స్థానికులు దుస్తులు కప్పినట్లు పలువురు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ పార్వతిది హత్యా లేక ఆత్మహత్యా అనే విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి వుంది.

80 గ్రాముల బంగారు నగలు చోరీ

కలికిరి : స్థానిక కలికిరి పట్టణంలో టీబి రోడ్డు నందు ఇంటి తాళాలు పగలకొట్టి, దొంగతనం జరిగిన సంఘటన కలికిరిలో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు స్థానిక టిబి రోడ్డులోని రెండవ వీధిలో నివాసమున్న పి.సుబ్రహ్మణ్యం తన ఇంటికి తాళాలు వేసుకొని గత ఆదివారం రాత్రి తన భార్య బిడ్డలతో కలిసి ఇంటి మిద్దెపైన పడుకొని, తిరిగి సోమవారము ఉదయము 4 ఉదయం గంటల ప్రాంతములో వారు క్రిందికి రాగా, అప్పటికే ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలను పగులగొట్టి, ఇంటిలోనికి ప్రవేశించి, బీరువాలోని సుమారు 80 గ్రాముల బంగారు నగలను చోరీ చేసుకొని వెళ్ళినట్లు పోలీసులకు పిర్యాదు చేశారు. వాయల్పాడు ఇన్‌ఛార్జి సిఐ పి.నాగేంద్ర, ఎస్ఐ లోకేశ్ రెడ్డి, ఆదేశాల మేరకు ఎన్ .మధుసూదనాచారి కేసు నమోదు చేసి, క్లూస్ టీంను రప్పించి, సంఘటనా స్థలములో వేలిముద్రలను సేకరించి, సమీపములోని సిసి ఫుటేజ్ లను పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రమాదంలో మహిళకు గాయం

తంబళ్లపల్లి : మండలంలో యంత్రంలో పడి మహిళా రైతు చేతివేళ్ళు తెగిపోయిన ఘటన మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని ఎద్దులవారికోటకు చెందిన శ్రీనివాసులు భార్య మహిళా రైతు గురుదేవి పాడి ఆవులకు కట్టర్ యంత్రంలో గ్రాసుగడ్డి కత్తిరిస్తుండగా ప్రమాదవశాత్తు యంత్రంలో చేయి పడి కుడిచేతి నాలుగు వేళ్ల కట్ అయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ ఆమెను మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.